# వాయిదాపడ్డ భజంత్రీలు

## శ్రీసుభా

లక్ష్మి తలవంచుకుని ఆఫీసు పని చేసు కుంటోంది. ఇంకొక్క గంట పనిచేస్తే చాలు ఐదు అవుతుంది. ఆ తర్వాత ఆఫీసనే దుకాణం కట్టేసి ఇల్లనే జైలులోకి పోవచ్చు....తల్లీ. తండ్రీ అన్నయ్యా వదిన....వీళ్ళలో ఎవరు జైలు వార్డెన్. ఎవరు సెంట్రీ. ఎవరు ఇంకా ఇంకా....

లక్ష్మికి నవ్వొచ్చింది.

ఇంతలో అరుణ వచ్చింది.

"ఏమే, ఏం చేస్తున్నావ్?" అంటూ.

"కాగితాలు మేస్తున్నాను"

"ముందో పది రూపాయలు పడెయ్యే. రేపు వాసంతి పెళ్ళి పార్టీ వుంది"

లక్ష్మి అదోలా చూసింది అరుణవైపు.

"అయితే అన్నీ మర్చిపోయావా? మొన్నే కదా వాసంతి పెట్టిన పెళ్ళి భోజనం తిన్నదీ"

"సారీ, దాని పెళ్ళికి నేను రాలేదు"

అరుణ చిన్నగా నవ్వేసి "అందుకే మర్చి పోయావ్. రేపు మన సెక్షన్ వాళ్ళం చిన్న విందు చేసి దాన్నీ దాని మొగుణ్ణీ దీవించి. ఓ టైంపీసూ. ఓ బెడ్‌రూమ్ లాంపు లాంటివి ఇచ్చి చేతులు కడుక్కోవాలి"

"ఇలాంటి పార్టీలకు నేను డబ్బు ఇవ్వనే" అంది విసుగ్గా.

"ఎందుకట"

"అందరిలాగా అదీ పెళ్ళి చేసుకుంది. అంతేగా.... దీనికి మనం జబ్బలు చరుచు కోవడం దేనికి"

"అదేమిటే నీకు తిక్కగానీ పుట్టిందా. ఈ రోజు...."

"తిక్కకాదే. కోపం. కోపం కాదు కక్ష! కక్ష కూడా కాదు దాని పేరు ఆవేశం"

"అబ్బో"

"అసలు మనం ఏమనుకున్నాం కట్నాలు అడిగే మొగాణ్ణి చాచి లెంపకాయ కొట్టాలను కున్నామా లేదా? సూటూ బూటూ వేసుకుని, సైడ్‌లాక్స్ పెంచుకుని, మొహం మీదవిషపు నవ్వు పులుముకుంటే వాడు పెళ్ళి కొడుకయి పోతాడా? పదివేలు తీసుకుని ఓ జత మంగళ సూత్రాలు మెడలో కట్టేయడం గొప్పా? అలా కట్టినవాడు "నేను నీ మొగుణ్ణంటూ మీద చెయ్యేస్తే నళ్ళు కంపరం పుట్టకుండా మనం నవ్వడం. ప్చ....ఇదో ఘోరమే. వాసంతి మొగుడికోసం మొహం వాచిపోయిందే! అందుకే అంతా మర్చిపోయింది. అలాంటి దానికి మనం పార్టీ ఇవ్వాలా? నేను చచ్చినా ఇవ్వను. ఆ డబ్బేదో అనాధకిస్తే మంచిది"

అరుణకి లక్ష్మి మొహంలో స్థిర ముద్ర వేసుకున్న బాధ కన్పిస్తూనే వుంది. కొంచెం సేపు వూరుకుని—

> విప్లవం మేధావుల్ని భయపెడుతోంది....చదువుకున్నవాళ్ళని ముక్కు మీద వేలేసుకునేటట్టు చేస్తోంది .... అదీ మన దేశప్రగతి. ఏం చేస్తాం? కానీ చదువుకున్న మీలాంటివాళ్ళు నవ్వితేమాత్రం ఘోరం....పదేళ్ళలో రావల్సిన మార్పు మరో పదేళ్ళు ఆలస్యం అవడం ఖాయం........

"ఇదంతా కోపమేనా" అంది నెమ్మదిగా.

"ఒళ్ళు మండిపోతోంది"

* * *

లక్ష్మిని గుమ్మంలోనే వదినగారు వాటేసు కుంది. గదిలోకి వెళ్ళకుండానే బుగ్గల మీద ముద్దు పెట్టుకుంది, కితకితలు పెట్టింది.

"ఇదేమిటి వదినా రాంగ్ నెంబర్ టేప్ చేస్తున్నావ్. అన్నయ్య కేంప్‌కి వెళ్ళి ఎంత పది రోజులయినా ఇంత దారుణమా?" అంది లక్ష్మి హాస్యంగా.

"అది కాదోయ్ లక్ష్మి.... మొన్న నిన్ను చూడలేదు. పలివెల సంబంధం. అదే వాడ్రేవు వారి చిన్నవాడు అతగాడికి నువ్వు నచ్చావుట. అర్థమయిందా?" అంది కామేశ్వరి.

"అయితే నన్నిలా గుమ్మంలో అపి ఇలా సీన్ క్రియేట్ చేయమని కూడా వాళ్ళు కండిషన్ పెట్టారా?"

"ఎక్కువగా మాట్లాడితే సెన్సార్ వాళ్ళు భయపడే సీన్లు కూడా సృష్టిస్తాను"

"నాకేం అప్పుడు నువ్వే పేపర్లోకి ఎక్కుతావ్" లక్ష్మి నవ్వింది

ఆ రాత్రి భోజనాలు అయిన తర్వాతలక్ష్మికి కామేశ్వరి ఆ పెళ్ళికి చేయవల్సిన ఏర్పాట్లు గురించీ. ఇవ్వవల్సిన కట్నం గురించీ, ఎస్టిమేట్ వేసిన ఖర్చుగురించీ చెప్పింది.

"పాపం మీ నాన్నగారొక్కరూ ఎక్కడని అవస్థపడతారు. అన్నయ్యతో నేనే చెప్పాను"

లక్ష్మి కామేశ్వరి వైపు చూసింది. ఆ తర్వాత కామేశ్వరి మెడ చూసింది.

"ఏమని"

నా దగ్గర కొంత బంగారం వుంది. మీ అమ్మగారి వంటి మీద కొంత వుంది. ఏ బ్యాంక్‌లోనో పడేసి అప్పుతెస్తే గండం గడుస్తుంది.

"ఊఁ"

"మీ నాన్నగారి ఆ చెరువు కింద మిగిలిన అరెకరం అమ్ముతామంటున్నారుట. ఇదంతా కలిసి ఇరవైవేలు వస్తుందని మధ్యాహ్నం లెక్కలు వేశాం. దాంతో అమ్మాయిగారు ఈ గడపదాటి...."


"నన్నూ ఏ బ్యాంక్ వాళ్ళో లాకర్‌లో పెట్టుకుని లోన్ ఇస్తారేమోకనుక్కోవల్సింది"

కామేశ్వరి నవ్వేసింది. "మీ ఆయన వూరుకోడు కదమ్మా అలా చేస్తే"

"పాడు, వాడెవర్నో మా ఆయన అనకు. పెళ్ళికొడుకూ అనకు. మరేదో పేరుపెట్టు"

"ఇదేం కోపం తల్లీ" అంది.

లక్ష్మి మాట్లాడలేదు.



"సరే. నువ్వు నిద్రపో" అరుణ మంచం మీద నుంచి లేచింది.

"ఆగు వదినా"

"ఏమిటీ"

"నాకీ పెళ్ళి వద్దు. నాన్నగారితోనూ అమ్మతోనూ చెప్పు"

అరుణ ముసిముసిగా నవ్వుతోంది. బుగ్గ కింద చెయ్యి పెట్టుకుని.

"అవును. అలా కట్నాలిచ్చి మొగుణ్ణి కొనుక్కోవడం నాకు కిట్టదు. నాకసహ్యం. నాకు పెళ్ళి కాకపోయినా ఫర్వాలేదు. ఇలాగే వుంటాను

"నోర్మూద్దూ" అరుణ నవ్వబోయింది.

"సీరియస్‌గా చెబుతున్నాను పెళ్ళి ముహూర్తం పెట్టిస్తే నేను ఇంట్లోంచి పారిపోతాను. అంతే" అంది.

అరుణ "అలానా పో చూద్దాం. ఎక్కడికి పోతావో పెద్ద గొప్ప" అంటూ ఆ గదిలోంచి నిష్క్రమించింది.

లక్ష్మి ఆలోచిస్తూనే వుంది. ఒకటీ ఒకటీ రెండా, ఒకటీ ఒకటీ ఒకటా. లేక జీరోనా అంటూ మేథమెటికల్‌గా జీవిత గణిత శాస్త్రాన్ని తిరగదోడుకుంటోంది.

జీవితాన్ని ఢీకొట్టి ఓడిపోయిన వాళ్ళు, జీవితం చేతిలో కీలుబొమ్మలయిన వాళ్ళు, జీవితం అంటే అర్థమే తెలియని వాళ్ళు ఎందరో చుట్టూ కన్పిస్తున్నారు.

తన సమస్యని ఎలా పరిష్కరించాలీ అని ఆలోచించుకుంటూంటే ఆమెకి చాలా దారులు కన్పించాయి. నిజమే తలవంచుకుని కళ్ళు మూసుకుని నడిచే వాళ్ళ నెత్తిన భయం, పిరికితనం ఎక్కి తొక్కుతూనే వుంటాయి.

అదే కళ్ళెత్తి చూడగల్గితే మెదడును వికసింపచేసుకోగల్గితే లోకం విశాలంగా కన్పిసుంది.

* * *

మగపెళ్ళి వారు నానా హైరానా పడి మూటా ముల్లె నెత్తిన పెట్టుకుని కాందిశీకుల్లా రైల్లోంచి దిగారు. లక్ష్మి తండ్రి వెంకట్రావు ఆ జనాభాని ప్రెయారిటీ బేసిస్‌లో విడగొట్టి కొందర్ని టాక్సీలోనూ, ఇంకొందర్ని ఆటోల్లోనూ. మరికొందర్ని రిక్షా, సిటీబస్‌లలోనూ విడిదికి చేర్చారు.

విడిది ముందు రకరకాల వాహనాలు ఆగాయి. మృగరాజులా ముందు పెళ్ళికొడుకు తండ్రి రాఘవయ్యగారు దిగాడు. ఆ తర్వాత ఆడపులిలా ఆయన భార్య అనంతలక్ష్మిదిగింది పిల్లకూనలా పెళ్ళికొడుకు రాఘవ దిగాడు, ఆ తర్వాత పురుగూ పుట్రలా బంధుకోటి.

కానీ రాఘవయ్య కళ్ళముందు షామియానా ఆ షామియానాకున్న "వరకట్నం తీసుకోవడం నేరం" "కట్నం కోరిన పెళ్ళికొడుకు-పిల్లి" "బలి అవుతున్న ఆడపిల్లల్ని రక్షించండి" లాంటి ప్లేకార్డ్ కన్పించాయి. రాఘవయ్యగారిని చూసి టెంట్‌లోంచి అరుణ ముందుకు వచ్చి.

"కట్నం తీసుకోవడం నేరం. మీరు మీ అబ్బాయికి పదివేలు కట్నం తీసుకుంటున్నారని మాకు తెలిసింది. ఈ రోజునుంచీ మేం ఇక్కడ అమరణ నిరాహారదీక్ష చేయబోతున్నాం" అంటూ వరకట్న దురాచారం మీద ప్రభుత్వ వుద్దేశాల్ని గుప్పించిన పేంప్లెట్లు అక్కడున్న వాళ్ళందరికీ పంచింది.

"అమ్మా నువ్వెవరు?" అనగల్గాడు వెంకట్రావు.

"సారూ నాకు ముప్పైఏళ్ళు.... పదేళ్ళబట్టి ప్రభుత్వం ఉద్యోగం చేస్తున్నాను.... కట్నం యివ్వలేనికారణాన్న పది సంబంధాలుచేత తిరస్కరింపబడిన చరిత్రకలదాన్ని.... అదిగో ఆ అమ్మాయి పాతికేళ్ళు.... దానికీ ముప్పైఏళ్ళ

....మాకు అంగవైకల్యంలేదు. మా మీద అపనిందలూ, అభాండాలూ లాంటివికూడా లేవు.... అయినా మా పెళ్ళిళ్లు అవడంలేదు.... కారణం ?"

"ఇదేమిటి గొడవ....మమ్మల్ని లోపలికి వెళ్ళనిస్తారా లేదా ?"

అరుణ నవ్వింది.

"వెళ్ళండి....కానీ ఈ పెళ్ళి జరగాలంటే మాత్రం మా షరతులకు మీరు ఒప్పుకోవాలి"

"లేకపోతే"

"చూడండి.... అదిగో ఆనిద్రపోతోందే సునంద.... ఇప్పటికి పదిహేను రోజులుగా తిండి తినడంలేదు........ఇలా పెళ్ళిళ్ళు జరిగే చోటల్లా కేంప్‌వేసి మా అయిష్టతని తెలయ జేస్తున్నాం.... అదిగానీ ఒకవేళ చచ్చిపోతే ఆపాపం మీదికాదు..అదిగో ఆపెళ్ళికొడుకుది" అంది, ఆతర్వాత రాఘవ దగ్గరకు వెళ్ళింది.

రాఘవ అరుణవైపు చూశాడు.

"అయామ్ అన్ మేరీడ్, బట్ నాట్ మేడ్...." అంది నవ్వుతూ.

"ఇది మీ ఉద్యమమా...."

"కాదు....విప్లవం...." అంది సీరియస్‌గా.

రాఘవ విప్లవం అనేమాటకి నవ్వేశాడు.

"విప్లవం మేధావుల్ని భయపెడుతోంది.... చదువుకున్నవాళ్ళని ముక్కుమీద వేలేసుకునే టట్టు చేస్తోంది.... అదీ మన దేశప్రగతి. ఏం చేస్తాం ? కానీ చదువుకున్న మీలాంటివాళ్ళు నవ్వితేమాత్రం ఘోరం....పదేళ్ళలో రావల్సిన మార్పు మరో పదేళ్లు ఆలస్యం అవడం బావుండదు...."

ఈసారి రాఘవ నవ్వలేదు.

"థేంక్స్" అంది అరుణ.

ఆతర్వాత అరుణ కొన్నిషరతులు పెట్టింది. ఆడపెళ్ళివారు పంపించే అల్పాహారాలూ లోపలికి పోకూడదు. ఎవరి తిండి వాళ్ళే తినాలి. వరకట్నంగురించీ దాని అరాచకత్వం గురించీ అదే టెంట్‌లో రాఘవయ్యగారి అధ్యక్షతలో చిన్నమీటింగ్ జరగాలి. అందులో ప్రధానవక్త రాఘవ కావాలి.

ఇంతలో వెంకట్రావుగారు ముందుకు వచ్చి అరుణతో ప్రాధేయ పూర్వకంగా అన్నాడు. "చూడమ్మా.... ఇది మీలాంటి వాళ్ళు చేయవల్సిన పనికాదు....మాఅమ్మాయి కేకాదుమీకూ పెళ్ళిళ్ళు కావాలి.... ఇలాంటి పనులవల్లమీరేదో సాధిస్తారనుకోవడం వెర్రితనం.... ఆదర్శం అనేది వ్యక్తి రక్తంలో జీర్ణించి వుండాల్సిన తత్వం....గారడీవాడు సృష్టించే మామిడిచెట్టు సత్యం కానట్టే మీ నిరాహారదీక్షలూ ఆమరణ వుపవాసాలూ కూడా ఆచరణలో సఫలం కావు...."

"మీరు ఊరుకోండి నాన్నా.... నేను పోలీస్ స్టేషన్‌కి ఫోన్ చేస్తాను. వీళ్ళ సంగతేమిటో వాళ్ళు తేలుస్తారు...." అన్నాడు లక్ష్మి అన్న.

"ఫోన్ చేయండి.... మాకేం భయంలేదు. ఈ ఊరిలో నలుగురైదుగురు పెద్దలు-లోకల్ ఎం.ఎల్.ఏ రాజభూషణంగారూ మా పక్షాన వున్నారు.... అరగంటలో ఆయనా ఇక్కడికి వస్తారు.... అన్ని విషయాలూ అప్పుడే తేల్చుకుందాం...."

అందరూ ఒకరి మొహాలు ఒకరు చూసుకున్నారు. బిక్కుబిక్కుమంటూ మగపెళ్ళివారు విడిదిలోకి వెళ్ళారు. వాళ్ళ వెనక చేతులు కట్టుకుని వెంకట్రావూ కొడుకూ నేరస్తుల్లా వెళ్ళారు.

* * *

ముహూర్తం ఆ తెల్లవారగట్ల ఐదుగంటలకు. ఇటు వెంకట్రావూ అటు రాఘవయ్యా తెగ మథనపడుతున్నారు.

"మాదేంవుందండీ.... మేం పెళ్ళికి తయారయ్యే వచ్చాంగా.... పదండి మీ ఇంటికి పోదాం" అన్నాడు రాఘవయ్య అదోలా.... రాఘవయ్య దృష్టి వెంకట్రావుగారి దగ్గరనుంచి అందవల్సిన కట్నండబ్బు మీదవుంది. 'సర్దుబాటు కాలేదు. పెళ్ళికి ముందు యిస్తా' నంటే వప్పుకున్నాడు.... అసలదే తన పొరబాటు.... ఈ నిరహారదీక్ష, ఆడపిల్లలు ఆగడం ఆయన్ని చలింప చేయలేదుగానీ ఆయనకు వెంకట్రావుమీద అనుమానాన్ని పెంచాయి.

అటు వెంకట్రావు కూడా మరోరకంగా మథనపడుతున్నాడు. పొలం అమ్మి తెచ్చిందీ. బ్యాంక్‌లో బంగారం కుదువబెట్టి తెచ్చిందీ అంతా లక్ష్మి చేతిలో పడింది. పెళ్ళయ్యేవరకూ యివ్వనని భీష్మించుకుని గదిలో దూరి తలుపులు మూసుకుంది. తను బ్రతిమలాడాడు.



## అమ్మబడును

సీతాపతికి ఇల్లు అమ్మేద్దా మనిపించింది వెంటనే బ్రోకర్‌కి తన ఉద్దేశం చెప్పాడు


వెంటనే ఆబ్రోకరు 'ఇల్లు అమ్మబడును' అంటూ అద్భుతమైన వర్ణనలతో పేపర్‌లో ఒక ప్రకటన వేయించాడు

ఆ ప్రకటన చదివేసరికి సీతాపతి మనసు మారిపోయింది.

బ్రోకర్‌తో "చూడు బాబూ! నా ఇల్లు ఇంత అందమైనది, ఇన్ని వసతులుగలది. అని నాకు తెలీదు ఇక ఈ జన్మలో ఇల్లు అమ్మను" అన్నాడు సీతాపతి

-పి. శ్రీదేవి (నర్సాపూర్)

లాటరీ టికెట్లు —రాగతిపండరి





### ట్రాజిడీ

"ఏరా! నీ మొదటి చిత్రం కామెడీయా? ట్రాజిడీయా?" అడిగాడు నటుడు నరేంద్రని, సురేంద్ర.

"అది టిక్కెట్ల అమ్మకంపై ఆధారపడి వుంటుంది" అన్నాడు నరేంద్ర.

"టిక్కెట్ల అమ్మకానికీ దానికీ సంబంధం ఏమిటి?" ఆశ్చర్యంగా అడిగాడు సురేంద్ర.

"ఎక్కువ టిక్కెట్లు అమ్ముడయితే కామెడీ తక్కువ అమ్ముడయితే ట్రాజిడీ" అన్నాడు నరేంద్ర

—ఎ. నరేంద్రరెడ్డి (అనంతపూర్)

తల్లి చేతా అన్నగారి చేతా చెప్పించాడు.... లాభంలేకపోయింది.

ఇంతలో అక్కడికి అరుణా, యం.ఎల్.ఏ. రాజభూషణం వచ్చారు.

"వారేనండీ పెళ్ళికొడుకు తండ్రి.... మీరు చెప్పండి" అంది ధీమాగా.

"నేను పెళ్ళికూతురు తండ్రిని.... నా పేరు వెంకట్రావు.... ఈపిల్లలు ఆకతాయి తనంతో ఎలా గొడవచేస్తున్నారో చూడండి...." రాజభూషణం నిస్సహాయంగా అన్నాడు. "ఏం చేయను సామీ.... అదిగో ఆ టెంట్ లో అమరణ నిరాహారదీక్ష పట్టిందే అది నా బిడ్డే ఏం సెప్పమంటారు" అన్నాడు....

ఆ తర్వాత చీకటిలోంచి రాఘవయ్య వెలుగులోకి వచ్చాడు.... వెలుగులోంచి వస్తూ దివ్వెలా కన్పించిన రాజభూషణాన్ని చూసి దివిటీలా వెలిగిపోయాడు .... రాజభూషణం కూడా రాఘవయ్యనిచూసి, "ఓరి నువ్వట్రా" అన్నాడు....

"అరినీ" అన్నాడు రాఘవయ్య....

"ఈడు మావాడేనమ్మా.... నువ్వెళ్ళు అంతా నేసరిజేస్తాను" రాజభూషణం అరుణతో.

రాఘవయ్య రాజభూషణాన్ని పక్కకి తీసుకువెళ్ళి గుండె చెరువు అయినట్టు కంఠం మార్చుకుని నానాబాధనీ అభినయించి ఓ పావు గంట రాజభూషణం మెదడుని తన వాగ్ధారతో కడిగేయడం మొదలుపెట్టాడు....

రాజభూషణం అంతావిని "మరి కట్నం తీసుకోవడం నేరంకాదేంటి" అన్నాడు.

"నాబొంద .... వీడ్ని ఫారిన్ పంపి చదివింపించినా.... బోల్డు ఖర్చయిపోనాది.... పిల్ల ఎర్రగా బుర్రగా వుందని పేచీ ఎట్టడం మొదలెట్టాడు.... లేకపోతేనా యాభైవేలు ఖరీదు చేస్తాడు నాకొడుకు...." రాఘవయ్యవైపు చూస్తూనేవున్నాడు రాజభూషణం .... అప్పుడతనికి దూరంగా లాంతరు స్తంభాలకు ప్రతిగా నిలబడ్డ వెంకట్రావూ అతని కొడుకుగానీ, దీపశిఖలా వెలుగుతున్న అరుణగానీ టెంట్ లో ఆదర్శ నినాదాలుగానీ కనబడ్డంలేదు.

"వ్యవహారం ఎట్టా పరిష్కారం అవుత దబ్బా" అన్నాడు తనలోతానుగా.

* * *

రాత్రికిరాత్రి పెద్దబజారులో మార్వాడీసేట్ చమన్ లాల్ ఘాల్ చంద్ ని లేపి, ఇంటిని తాకట్టుపెట్టి, పదివేలు చేతబట్టుకుని, మరో చేత్తో గుండెలు చేతబట్టుకునీ చీకట్లో విడిదికి వచ్చిన వెంకట్రావుగారికీ అతగాడి సుపుత్రుడికీ—అక్కడ రాఘవయ్యగానీ, ఆయన సతీమణిగానీ వారి కుమారరత్నంగానీ కనబడలేదు .. హాల్లో విసిరేసిన కదంబందండల్లా ఆడవాళ్ళూ—వాళ్ళ పక్కల్లో పిల్లలూ, మాసిన బట్టల మూటల్లా మగవాళ్ళు నిద్రా మగతాకాని స్థితిలో జోగుతున్నారు.... వాళ్ళంతా పెళ్ళికి వచ్చిన బంధుజనం....

వెంకట్రావు ఖిన్నుడయి అటూ ఇటూ తిరిగి విడిదిలోవున్న ఫోన్ తీసుకుని రాజభూషణాన్ని నిద్రలేపాడు....

అటునుంచి రాజభూషణం వెంకట్రావు చెప్పిందంతావిని "నేనాడికి సెప్పానయ్యా. ఎక్కడికిపోయుంటాడు సెప్మా...." అన్నాడు.

"అదే అర్థంకావడంలేదు...."

"ఇంకేం కథ అర్థమవుతోందిగా. ఈ పెళ్ళి జరిగేది కాదని ఆడికి అనుమానం అట్టుకుంది. నువ్వు దబ్బివ్వలేదంట .... ఆడసలేడబ్బు పిశాచి. ఆడి కొడుకూ అంతే! ఎదవ సదువు సదివాడు. బుర్రలేదు.... పోనీయ్! నీ కూతురికి మరో సంబంధం చూడు. నే దగ్గరుండి సేయిత్తా పెళ్ళి...." అంటూ హితోపదేశం చేసి ఏదో గుర్తుకు వచ్చినవాడిలా "ఓ ఎంకట రావూ! ఆ టెంట్ లో మా చిన్నది సునంద వుందిగా.... ఈ కబురు దాని సెవినెయ్యయ్యా! కొంచెం లెగవమనిసెప్పు. పొద్దుగాలే దానిసేత నువ్వే నిమ్మరసం తాగించాల" అంటూ ఓ పొలికేక పెట్టాడు.

వెంకట్రావుగారికి రాజభూషణం సూక్తులూ, హిత వాక్యాలూ అర్థం కావడంలేదు. చెయ్యి


డా॥ పి. వి. కె. రావ్, B.A.
వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్సు స్పెషలిస్టు
వివాహము వాయిదా వేయనవసరములేదు

హస్తప్రయోగం, నరముల బలహీనత, శీఘ్రస్కలన. ములకు ఆయుర్వేదచికిత్స పోస్టుద్వారా చికిత్స కలదు.
రావూస్ క్లినిక్,
టి. బి. రోడ్, తెనాలి.
ఫోన్ : 700—1010.



పోటీ క్విజ్
రూ. 50,000లు. గెల్చుకోండి!
A.F.C. సంస్థనుంచి...
సంచలనం
సచిత్రవారపత్రిక
వెలువరించనున్న సందర్భంలో ఒక ఆసక్తికరమైన పోటీక్విజ్ ను ఏర్పాటు చేసాము పాఠకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొన గోర్తాము
❀ ఈ పోటీక్విజ్ ప్రవేశ పత్రాలకై మీ అడ్రసు వ్రాసిన 35 పైసలు పోస్టు కవరు ఈ దిగువ అడ్రసుకు పంపి పొందగలరు.
M/s. A.F. కార్పొరేషన్
మండపేట 533308.
తూ॥గో॥జిల్లా. (A.P.)

జారిన పరువు. తలకెక్కి తొక్కుతున్న అవమానం. కళ్ళనిండుగా కమ్మిన దుఃఖం యివే ఆయన్ని కిందా మీదా చేస్తున్నాయి.

* * *

రెండు నెలల తర్వాత రాజభూషణం తన కూతురు సునంద పెళ్ళి నిశ్చయం చేశాడు. అదీ ఆదర్శ వివాహం ఊళ్ళో వున్న ఆదర్శ మండలివాళ్ళ మీటింగ్ హాల్లో ఊళ్ళో వున్న బుధజనుల సమక్షంలో పెళ్ళి కూతురూ, పెళ్ళి కొడుకూ దండలు మార్చుకోవడం.... కోలాహలం వుండదు. ఆనవాయితీలూ, ఆంక్షలూ వుండవు. పత్రికలవాళ్ళు. బంధువులు, వర కట్నం పిశాచాన్ని పారదోలడానికి కంకణం కట్టుకున్నవాళ్ళందరూ మిత్రులు.

వేదికమీదకి ఊళ్ళో ప్రముఖుడొకాయన వచ్చి పెళ్ళి కూతుర్నీ పెళ్ళి కొడుకునీ ఆహ్వానించాడు

సునంద వచ్చింది. ఆ వెనక రాఘవ వచ్చాడు.

ఆ పెళ్ళికి వచ్చి హాల్లో కూర్చున్నవాళ్ళల్లో లక్ష్మీ. అరుణా కూడా వున్నారు వాళ్ళిద్దరూ సునంద పిలుపుమీద వచ్చారు

అధ్యక్షుడు పావుగంట మాత్రం మాట్లాడతానని మరో అరగంట తన చాకచక్యాన్నీ, చమక్‌నీ మాటల్లో రంగరించి అతిథుల హృదయాల్లోకి చొచ్చుకుపోవాలని విశ్వ ప్రయత్నం చేసి అది నెగ్గక మొహం చిన్నబుచ్చుకుని కుర్చీలో చతికిలబడి గులాబీ దండలో వున్న పువ్వుల రేఖలు విరవడంలో నిమగ్నుడయ్యాడు.

ఆ తర్వాత రాఘవ లేచాడు. కొంచెంసేపు హాలునీ ఆ తర్వాత ఆ హాలు రూఫ్‌నీ చూసి. కాసేపు టేబిల్‌మీద మంచినీళ్ళ గ్లాసుని రకరకాలుగా మార్చి. చిన్నగా దగ్గి ఓసారి సునందని చూసి, సునంద ట్రాన్స్‌మిట్ చేసిన నవ్వుని అందుకుని అన్నాడు.

"పెద్దలకు నమస్కారం. ఈ చక్కని సాయంకాలం మీ అందరికీ ఓ కథ చెప్పే అవకాశం రావడం నా అదృష్టం. కట్నం



### పళ్ళాడ్

మా 'పళ్ళాడ్' పొడిని వాడండి. తెల్లని ముత్యాల్లాంటి పళ్ళను పొందండి—ఈ అడ్వర్‌టయిజ్‌మెంట్ బంగారయ్యను ఆకట్టుకుంది.

సినిమానుండి వస్తూనే ఓ పళ్ళాడ్ పొడి డబ్బా కొనేశాడు

అంతే! నెల తిరక్కుండా ఎంచక్కా బంగారయ్య పళ్ళన్నీ వూడిపోయాయి వాటి స్థానే తెల్లని ముత్యాల్లాంటి కట్టుడు పళ్ళు వచ్చేశాయి

-ఎమ్. డి అబ్దుల్ అజీజ్ (రాజమండ్రి)


# ఆదిత్య సాహితీ పజిల్

## గెలవండి రూ. 3,500/- లు

అల్ కరెక్టుకు రూ. 2000
ఒక తప్పుకు రూ. 1000
మినీ కూపన్ రూ. 500
(అల్ కరెక్టుకు మాత్రమే)
మినీ కూపన్ 5, 6, 7, 8.

**ఉచితం**
10 ఎంట్రీలకు మినీ కూపన్ Free
50 ఎంట్రీలకు ఒక పెద్ద స్టీల్‌గ్లాస్
100 ఎంట్రీలకు ఎగ్జిక్యూటివ్ ఫైల్ + ఒక బాల్ పెన్ను

ముగింపు తేది 13-6-81 కీ సొల్యూషన్ 16-6-81 ఆంధ్రభూమి (డైలీ)

ప్రవేశ రుసుము ఒక రూపాయి మాత్రమే

ఎక్కువ ఎంట్రీలు పంపువారికి ఉచిత బహుమతితోపాటు ఒక ప్రైజ్ గ్యారంటీ

ఆధారము :

(1) ........వాగ్దానాలు చేయబోకు అది ఒక రకమైన పాపమే. (నెరవేర్చలేని/శుష్క)
(2) పరిపూర్ణత నొందునది.........ఒక్కడే. దేవుడుకూడకాదు. (నరుడు/మానవుడు)
(3) గొప్పవారివెనుక గొప్ప గొప్ప.........ఉంటాయి. (తప్పులు/అబద్ధాలు)
(4) వర్షానంతరం మెరిసే సూర్యకాంతి వంటిది......... (మోహం/కామం)
(5) ధనం మాటలు నేర్చినచోట.........మూగది అవుతుంది. (దానం/ధర్మం)
(6) .........వాదంలో ఓడించడం అసాధ్యం. (అజ్ఞానిని/జ్ఞానిని)
(7) .........అనేది సహజ సంపదలాంటిది. (సంతృప్తి/తృప్తి)
(8) తక్కువగా మాట్లాడాలి, ఎక్కువగా......... (తినాలి/శ్రమించాలి)

నిబంధనలు :

(1) దిన, వార, మాసపత్రికలు మరియు నవలలు మొ॥ పుస్తకములనుండి సాహిత్యం సేకరించబడును. సాహిత్యంలోని నిజమైన పదమును (బ్రాకెట్లలో) ఎన్నుకుని తెల్ల కాగితముపై వరుసక్రమములో వ్రాసి గడువు తేదినాటికి మాకు చేరాలి. తర్వాత అందినవి చెల్లవు. (2) ఒకరు ఎన్ని ఎంట్రీలైనను పంపవచ్చు. ఎన్ని బహుమతులైనను పొందవచ్చు. విజేతలు ఎక్కువయినచో బహుమతి అందరికీ సమంగా పంచబడును. (3) M.O. రశీదు జతచేస్తూ క్రాస్‌చేయని I.P.O. గాని, D.D. ద్వారా పంపాలి. పజిల్‌కు సంబంధించిన ప్రతి విషయములోను మేనేజ్‌మెంటువారిదే తుది నిర్ణయం. (4) లావాదేవీలు నిజామాబాదు కోర్టులో పరిష్కరించుకోవాలి. అవసరమైనప్పుడు నిబంధనలో మార్పులు, చేర్పులు చేయబడును.

NOTE :— ఉచిత బహుమతులు వి. పి. పి. ద్వారా పంపబడును. చార్జీలు విజేతలు భరించుకోవలెను.

ఆదిత్య సాహితి పజిల్
బాలాజీ వీధి, నిజామాబాద్—503001



ట్రీట్ మెంట్ !

మంత్రి మహేశం పిచ్చాసుపత్రిని సంద ర్శిస్తున్నారు

'ఈ ఆసుపత్రిలో డాక్టర్లున్నట్టు లేదే ?' అన్నారు

'అవునండి' అన్నాడు కూడావున్న వార్డెన్.

'మరి ట్రీట్ మెంట్ ఎవరిస్తారు?' అడిగారు మంత్రిగారు.

'దానికేముంది సార్ ! ఇద్దరేసి పిచ్చి పేషెంట్లని ఒకోగదిలోపెట్టి తాళంవేసేస్తాం. కొన్నాళ్ళకి ఒకడిపిచ్చి ఒకడు కుదిర్చేసు కుంటాడు' అన్నాడు వార్డెన్ వినయంగా.

—అనూరాధ (విశాఖపట్నం)

తీసుకోవడం, కట్నం తీసుకుని ఆడపిల్లకి అమ్ముడుపోవడం అన్యాయం అని నాకు తెలుసు. అలాంటి పెళ్ళి కొడుకుని భర్తగా అంగీకరించకూడదనే ఆదర్శంగలవాళ్ళు ఆడ పిల్లల్లో వుంటారనీ నాకు తెలుసు. కానీ ఆ ఆదర్శంకోసం జీవితం బలి అయినా వెనకాడని అమ్మాయిలు ఈ రోజుల్లో వుంటా రనీ, వాళ్ళు ఎంతకయినా తెగించి సత్యా గ్రహాలూ ఆమరణ నిరాహార దీక్షలూ చేస్తారని మాత్రం నాకు తెలియదు. ఆ నిజం ఈమధ్యనే నాకు తెలిసొచ్చింది. నిజం భయపెడుతుందని అదే నిజం కళ్ళకున్న పొరల్ని ఛేదిస్తుందనీ అప్పుడే అర్థమయింది.

నేను నిజానికి పదివేలకి ఓ అమ్మాయికి అమ్ముడుపోవల్సివుంది. కారణాంతరాలవల్ల అది జరగలేదు నా అదృష్టం కొద్దీ కాణీ కట్నం తీసుకోకుండా ఓ కన్నెపిల్ల మెడలో మూడు ముళ్ళువేసే అవకాశం నాకొచ్చింది. అందుకే ఈ అవకాశాన్ని నేను నా తల్లి దండ్రులు బంధువులు కాదన్నా వదులుకోలేదు. అయితే ఎంత ఆదర్శవాదయినా అన్ని పరీక్షలు ఎదుర్కోవల్సి వుంటుందేమో....తన ఆదర్శం కోసం చుట్టూజనాన్ని బాధించాల్సి వస్తుంది. అదే విషమ పరీక్షలో నేను కొట్టుమిట్టాడుతూ వుంటే ఇప్పుడు ఇక్కడ కూర్చున్న' అదే యీవిడ కుమారి సునందగారు నన్ను ధైర్యంగా వుండమని హితవు చెప్పారు....ఆవిడ ఏం చేసారో, ఆ తర్వాత మేఇద్దరం కలిసి ఏం చేయబోతున్నామో ఆవిడే చెప్తారు...." అంటూ గ్లాసులో నీళ్లు తాగి కుర్చీలో చతికిల బడ్డాడు .

సునందలేచింది....హాల్లో ఎవరికోసమో ఆమె కళ్లు వెదికాయి. నెమ్మదిగా మొదలు పెట్టింది....

"కట్నం కావాలనే పెళ్ళి కొడుకులూ, కొడుకు కట్నం తేవాలని కోరుకునే తల్లి దండ్రులతోనూ నిండిపోయిన మన సమా జంలో ఆదర్శవంతులు ఎక్కడ దొరుకుతారని" వెదికే బాధ్యత ఈనాడు ఆడపిల్లల మీదే వుందని నా వుద్దేశ్యం

నేనూ లక్ష్మి, అరుణా స్నేహితులం.... "కట్నం తీసుకునే మగవాడితో పొత్తు కలప కూడదని" మేం బాసలు చేసుకున్నాం అందుకే లక్ష్మి పెళ్ళి, ఈ రాఘవగారితో జరగబోతూంటే నానా రభసాచేసి ఆపాం....

కానీ పదివేలు తీసుకుని పెళ్ళిచేసుకుందా మని ముందుకొచ్చిన ఈయనకు ఆ పెళ్ళి తప్పి పోయి, బేక్ డోరున ఇరవై వేలిస్తానని ముందు కురికిన మరో ఆడపిల్ల తండ్రి ఎదురయ్యాడు. ఈయన పాపం హడలెత్తి పోయాడు. డబ్బు చేదయింది. అది హృదయాన్ని విషపూరితం చేస్తుందని ఆ రోజే ఆయనకు తెలిసింది. తండ్రి పట్టు, తల్లికన్నీళ్లు, అన్న వదినల ప్రాధేయ పడ్డారు ఈయన్ని కిందా మీదా చేశాయి....

ఆ సమయంలోనే మేం ఇద్దరం కలిశాం. విషానికి విరుగుడు విషం అని మరోసారి నిర్ధారణకివచ్చాం.... పెద్దవాళ్ళ పులుల వేటలో మేం పావులం కాదల్చుకోలేదు. ఆ తర్వాత.

నేను లక్ష్మిని కలిశాను. లక్ష్మి అరుణని కలి సింది. ఆఖరిగా మేం నలుగురం కలిసి కలి విడిగా మాట్లాడుకున్నాం....సునంద కాసేపు ఆగి అంది.

"అందుకే ఇప్పుడు ఇక్కడ నా స్థానంలో కుమారి లక్ష్మి మీ అందరిముందూ దర్శన మిస్తుంది. రాఘవగారికినచ్చిన లక్ష్మి ఈ వేళ నుంచీ లక్ష్మిరాఘవ అవుతుంది.

ఈ నా నిర్ణయం నా తల్లిదండ్రులకు-అటు రాఘవగారి తల్లిదండ్రులకు కోపం ఒక్కటే కాదు క్రోధం కలగజేయచ్చు. కానీ అందుకు బాధ్యులం మేంకాదు. కాలమే ఈ పరిష్కారం మాకు చూపించింది. శెలవు" అని.

"లక్ష్మిని వేదిక మీదకు ఆహ్వానిస్తున్నాము" అంది. లక్ష్మి అరుణ సహాయంతో వేదిక మీదకివస్తే సునంద అరుణ పక్కన నిలబడింది.

హాలంతా క్షణం నిశ్శబ్దం. ఆ తర్వాత ఆహ్వానితుల్లో తెలివి మంతుడయిన వ్యక్తి చప్పట్లు కొట్టడంతో మిగిలిన వాళ్ళంతా దాన్ని అనుకరించారు.

ఆ తర్వాత అయోమయంనుంచి తేరుకుని అధ్యక్షుడు ఉపన్యాసం మొదలుపెట్టాడు. అంతే!

✱


ఆత్మ రక్షణ

(లైసెన్సు అవసరం లేదు)

దొంగలు, క్రూరజంతువుల బారినుండి రక్షణకు, వినోదానికి ఫోల్డింగ్ 50 షాట్స్ ఆటోమేటిక్ మోడల్ పిస్టలు. పెద్ద శబ్దంతో మంటలను వెదజల్లు తుంది.




నలుపురంగు. ధర రు. 66/-. లెదరు కేసు. 200 షాట్లు ఉచితం. పోస్టేజీ రు. 8-50 లు అదనం. వంద అదనపు షాట్ల ఖరీదు రు. 5-లు. మీ చిరునామాను హిందీ లేదా ఇంగ్లీషులో వ్రాయండి.

V.I.P. SALES (ABW)
ALIGARH . 16 (U.P.)



నరముల బలహీనత, గుప్త రోగములకు ఉత్తమ చికిత్స!

పెండ్లి ముందు, పెండ్లి తర్వాత



సంప్రదించండి :

Dr. Z. H. ROY
(Govt. Regd.)
ఆసియా క్లినిక్

ఆర్.టి.సి. క్రాస్‌రోడ్,
సంధ్య టాకీస్ ఎదుట,
హైద్రాబాద్—500020

కృష్ణాటాకీస్‌వద్ద, కడప—1

Dr. K. Kesava Rao (Govt. Regd)